# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 60 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా ఆదివారం 11 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 60 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, SUN 11 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే ఇలాంటి ప్రచారం చేయరు

- మీడియాతో సీఎం చంద్రబాబు చిట్ చాట్
- జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదులపై దుష్ప్రచారం చేయరని వ్యాఖ్యలు
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబు
- పట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి చెందిందని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణ
- రాజధానిపై వైసీపీ ఇంకా విషం చిమ్ముతోందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నదీ గర్భం (river bed), నదీ పరివాహక ప్రాంతం (river basin)కు కనీస తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పినా రాజధాని విషయంలో ఇప్పటికీ విషం చిమ్మడం మానలేదని విమర్శించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన చంద్రబాబు, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

నీటి విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పడితే అంతిమంగా నష్టపోయేది తెలుగు ప్రజలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. “రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది? తెలంగాణతో కలిసి సహకరించుకుని మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి“ అని సూచించారు. నీటిని సమర్థవంతంగా వాడుకోవడం వల్లే రాయలసీమ స్వరూపం మారిందని, పట్టిసీమ ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యాన విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం దేశంలోనే ఉద్యాన (హార్టికల్చర్) రంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆపేసిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 2020లో కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నీటి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత అనేదే లేకుండా చూసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?

### జెలెన్‌స్కీ వ్యాఖ్యలపై ట్రంప్ ఏమన్నారంటే..!

- వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురోను అరెస్ట్ చేసిన అమెరికా
- పుతిన్‌కు కూడా ఇదే గతి పట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సూచన
- జెలెన్‌స్కీ వ్యాఖ్యలను తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- పుతిన్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదన్న ట్రంప్

వివరాలు 2లో..



## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..

### ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు

- రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల
- లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి
- అమరావతి టెండర్లను కొన్ని కంపెనీలకే ఇచ్చారని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా

వివరాలు 2లో..

## నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్

- కరూర్ సభలో తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు ముమ్మరం
- నటుడు విజయ్‌కు సమన్లు జారీ.. 12న ఢిల్లీలో విచారణ
- విజయ్ ప్రచార వాహనాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు
- ఇప్పటికే పలువురు టీవీకే నేతలు, జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించిన సీబీఐ



**పెన్ పవర్ డెస్క్:**తమిళ సినీ నటుడు, రాజకీయ నేత విజయ్ చుట్టూ కరూర్ తొక్కిసలాట కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 12న ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కేంద్ర దర్యాప్తు

వివరాలు 2లో..

## హైదరాబాద్-విజయవాడ హైవేపై పండుగ రద్దీ.. ఈ రూట్లలో వెళ్తే బెటర్ అంటున్న పోలీసులు

- సంక్రాంతి పండుగ వేళ విజయవాడ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్
- పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
- గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారికి నాగార్జునసాగర్ హైవే మార్గం సూచన
- విజయవాడ, ఖమ్మం వెళ్లేవారు భువనగిరి మీదుగా వెళ్లాలని తెలిపిన పోలీసులు
- ఆదివారం చౌటుప్పల్ సంతతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:**సంక్రాంతి పండుగ కోసం సొంతూళ్లకు వెళుతున్న ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కిక్కిరిసిపోయింది. శనివారం ఉదయం

వివరాలు 2లో..

## దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించి నాశనం చేశారు

### వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్

- తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందని మంత్రి ఆరోపణ
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శ
- ముక్కోటి ఏకాదశి నాడు తొక్కిసలాట జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్
- గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని తీవ్ర విమర్శలు
- దేవుడిని రాజకీయాలకు వాడుకోవద్దని వైసీపీ నేతలకు మంత్రి హితవు



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల పవిత్రతను లక్ష్యంగా చేసుకుని, కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు వైసీపీ ముష్కర మూక విష ప్రచారం చేస్తోందని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతోందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ తిరుమల క్షేత్రాన్ని భ్రష్టు పట్టించిందని, ఇప్పుడు కూడా తమ నీచ రాజకీయాలను వీడటం లేదని ధ్వజమెత్తారు.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి సుభాష్ విమర్శించారు. దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించి, దర్శనాలను వ్యాపారంగా మార్చే వారిని పాలకమండలిలోకి తీసుకురావడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. గతంలో కొందరు నేతలు తమ అనుచరులతో కలిసి... డబ్బులు తీసుకుని

వివరాలు 2లో..

## అమ్మవారి ఆలయంలో అపశృతులు జరుగుతున్నాయి... వెంటనే ఆలయ శుద్ధి చేయండి



- కనకదుర్గ అమ్మవారి పవిత్రతను దెబ్బతీస్తున్నారన్న పోతిన మహేశ్
- చీకట్లోనే నైవేద్యం సమర్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శ
- పూజలకు వినియోగించే పాలలో పురుగులు కనిపించాయని మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:**విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరుసగా అపశృతులు చోటుచేసుకుంటుండటంపై వెంటనే శుద్ధి కార్యక్రమం నిర్వహించాలని వైసీపీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకుడు పోతిన మహేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా

వివరాలు 2లో..

## నదీగర్భం అంటూ జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

- ప్రపంచంలో ఎన్నో నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయన్న నారాయణ
- హైదరాబాద్, అమరావతి సచివాలయాలను పోల్చడం సరికాదని వ్యాఖ్య
- అమరావతి ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయన్న మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతిని నదీగర్భంలో నిర్మిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలెన్నో నదుల ఒడ్డునే ఉన్నాయని... నదీగర్భంలో అమరావతి అంటూ అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతిలో నిర్మిస్తున్న సచివాలయాన్ని హైదరాబాద్ లోని సెక్రటేరియట్ తో పోల్చి చూడటం సరికాదని అన్నారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, వారి సిబ్బంది అంతా ఒకే చోట ఉంటారని...

వివరాలు 2లో..

## టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచితే కఠిన చర్యలు.. ప్రైవేట్ ట్రావెల్స్ కు ఏపీ రవాణా శాఖ వార్నింగ్



- ఆర్టీసీ ధరల కన్నా 50 శాతం వరకు పెంచుకోవచ్చని వెల్లడి
- అంతకుమించి వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- బస్సులలో రవాణాశాఖ హెల్ప్‌లైన్ నంబరు డిస్‌ప్లే చేయాలని ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**సంక్రాంతి పండుగ రద్దీని ఆసరాగా తీసుకుని ప్రయాణికులను నిలువు దోపిడీ చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులను ఏపీ రవాణా శాఖ హెచ్చరించింది. టికెట్ ధరల పెంపు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వెనిజువెలా చమురు రంగం అమెరికా చేతుల్లోకి

వెనిజువెలా చమురు రంగంలోకి వెంటనే తిరిగి ప్రవేశించాలంటూ అమెరికా చమురు దిగ్గజ కంపెనీలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. వెనిజువెలాలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతులను సరిచేసి, అక్కడి విస్తారమైన చమురు నిల్వలను పూర్తిగా వినియోగించుకోవాలన్నదే లక్ష్యమని ఆయన చెప్పారు. ఇందుకు కోసం 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సమీకరించేందుకు వైట్ హౌస్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇటీవల అమెరికా సైనిక దాడిలో వెనిజువెలా మాజీ అధ్యక్షుడు నికోలాస్ మదూరోను అదుపులోకి తీసుకున్న తర్వాత, ట్రంప్ ఈ చర్యను అమెరికాకు ఆర్థిక అవకాశంగా చూపుతున్నారు. వెనిజులా చమురు తరలిస్తున్న ట్యాంకర్లను అమెరికా స్వాధీనం చేసుకుంది.

**చమురు అమ్మకాలను...**

గతంలో ఆంక్షలు ఎదుర్కొన్న 3 కోట్ల నుంచి 5 కోట్ల బ్యారెళ్ల వెనిజువెలా ముడి చమురు అమ్మకాలను అమెరికానే చేపడుతుందని ట్రంప్ చెప్పారు. ఈ అమ్మకాలను ప్రపంచవ్యాప్తంగా నిరవధికంగా నియంత్రించే యోచన ఉందన్నారు. వైట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో ప్రధాన చమురు కంపెనీల ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేసినప్పటికీ, గత అనుభవాల దృష్ట్యా జాగ్రత్త అవసరమని తెలిపారు. "ప్రస్తుతం వెనిజువెలాలో ఉన్న వాణిజ్య వ్యవస్థలు, చట్టపరమైన చట్రాలు పెట్టుబడులకు అనుకూలంగా లేవు," అని అమెరికాలో అతిపెద్ద చమురు సంస్థ ఎక్సాన్‌మొబిల్ సీఈవో డారెన్ వుడ్స్ చెప్పారు. సమావేశంలో ట్రంప్ స్వయంగా జోక్యం చేసుకుని కంపెనీలకు భద్రతపై హామీ ఇచ్చారు. "మీకు పూర్తి భద్రత ఉంటుంది. మీరు వెనిజువెలాతో కాదుడ నేరుగా మా ప్రభుత్వంతోనే వ్యవహరిస్తారు," అని చెప్పారు. భద్రతా హామీ వెనిజువెలా నాయకులు, ప్రజలతో కలిసి పని చేయడం ద్వారా వస్తుందని, అమెరికా సైన్యాన్ని అక్కడ మోహరించే ఆలోచన లేదని ట్రంప్ తెలిపారు.

**చైనా.. రష్యా...ఆక్రమించేవని...**

అవసరమైతే కంపెనీలే కొంత భద్రత ఏర్పాటు చేస్తాయని కూడా అన్నారు. ఎక్సాన్‌మొబిల్ గతంలో వెనిజులాలో తన ఆస్తులు రెండుసార్లు స్వాధీనం చేసుకున్న విషయాన్ని గుర్తు చేసింది. పరిస్థితిని అధ్యయనం చేసేందుకు బృందాన్ని పంపుతామని వుడ్స్ చెప్పారు. మదూరోను తొలగించి వెనిజులా చమురు రంగంపై అమెరికా పర్యవేక్షణ అవసరమని ట్రంప్ మరో కారణం చెప్పారు. తాము ఇది చేయకపోతే చైనా లేదా రష్యా చేసేవని అన్నారు. మరొకవైపు అమెరికావెనిజువెలా దేశాలు దౌత్య సంబంధాల పునరుద్ధరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. కరాకాస్‌లో అమెరికా దౌత్య కార్యాలయం పునఃప్రారంభంపై అధ్యయనానికి అమెరికా బృందం అక్కడికి వెళ్లినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.ట్రంప్ వచ్చే వారం వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మాచాడోను కలవనున్నట్లు ప్రకటించారు. అలాగే కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోతో వచ్చే నెల సమావేశం ఉంటుందని తెలిపారు.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు..

- మొదటి పేజి తరువాయి

రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు.50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు.సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని

చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథా చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు.అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షాన మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్'గా మార్చారని వ్యాఖ్యానించారు. జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. డీసెంట్రలైజేషన్ అన్నప్పటికీ జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని అన్నారు. అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు అమరావతిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు. చేసిన తప్పులు బయటపడతాయనే భయంతోనే ఇలా చేశారని వ్యాఖ్యానించారు.

ఎవరూ లేని ప్రాంతంలో రాజధాని కడుతున్నారని... వైజాగ్ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే అక్కడికి వెళ్లాలని జగన్ చెప్పారని సజ్జల అన్నారు. వైజాగ్‌ను గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన జగన్ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని, కూటమి ప్రభుత్వం కూడా వైజాగ్‌లో పనులు చేస్తూనే ఉందని చెప్పారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై పండుగ రద్దీ.. ఈ రూట్లలో వెళ్తే బెటర్ అంటున్న పోలీసులు

- మొదటి పేజి తరువాయి

నుంచే రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణం, పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పండుగ సెలవులు మొదలవడంతో వేలాది మంది ఒకేసారి బయలుదేరడం, దీనికితోడు హైవేపై జరుగుతున్న నిర్మాణ పనులు కూడా తోడవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు.గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే వాహనదారులు విజయవాడ హైవేకు బదులుగా నాగార్జునసాగర్ హైవే మీదుగా ప్రయాణించడం మేలని పోలీసులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నుంచి బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకుని సాగర్ హైవేలోకి ప్రవేశించవచ్చు. ఈ మార్గం కాస్త దూరం ఎక్కువైనా, ట్రాఫిక్ లేకుండా సాఫీగా ప్రయాణం సాగించవచ్చని చెబుతున్నారు. సాధారణ మార్గంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అలాగే ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్ వద్ద ఎగ్జిట్ తీసుకుని వరంగల్ హైవేపైకి చేరుకుని, అక్కడి నుంచి భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. చిట్యాల నుంచి నార్కట్‌పల్లిని దాటితే ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తగ్గుతాయని వివరిస్తున్నారు.

అంతేకాకుండా ఆదివారం చౌటుప్పల్‌లో జరిగే వారంతపు సంతతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండుగ రద్దీకి సంత కూడా తోడైతే పరిస్థితి తీవ్రంగా మారుతుందని, కాబట్టి ఆదివారం ప్రయాణించే వారు కచ్చితంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. వాహనదారులు ఓపికతో వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి నాశనం చేశారు

- మొదటి పేజి తరువాయి

30-40 మందిని దర్శనాలకు తీసుకెళ్లిన ఘటనలు బహిరంగ రహస్యమని అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తూ వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించారని తెలిపారు.

ఇటీవల ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా, ఎక్కడా చిన్న అపశ్రుతి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్తర ద్వార దర్శనం జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఒక చిన్న ఫోటోను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలు, వారి అనుబంధ మీడియా తొక్కిసలాట జరుగుతోందంటూ భయాన్ని సృష్టించేందుకు ప్రయత్నించాయని, ఇది పూర్తిగా విష ప్రచారమేనని మండిపడ్డారు. శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలో చిన్న పొరపాటు జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగినట్టే భావిస్తారనే స్పృహ వైసీపీకి లేకపోవడం దారుణమన్నారు. లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి విషయంలో సిట్ విచారణలో బంగారం, నగదు పట్టుబడినప్పుడు నాటి ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా మాట్లాడటం హిందూ ధర్మంపై ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు.

వైకుంఠ ఏకాదశి నాడు ప్రశాంతంగా జరిగిన దర్శన క్రమాన్ని చెడగొట్టేందుకు భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి మీడియా ద్వారా దుష్ప్రచారం చేయించారని మంత్రి సుభాష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తర్వాత భూమన ప్రెస్ ముందుకు వచ్చి ఏడుపు నటించడం సిగ్గుచేటన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయాల్లో శాస్త్రబద్ధంగా జరిగిన పునఃప్రతిష్ఠలకు కూడా రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారని విమర్శించారు.గత వైసీపీ హయాంలో ఆలయాల పేరుతో అక్రమ వసూళ్లు, నకిలీ ఖాతాలు, రథాల నిర్మాణం పేరుతో చెక్కుల దుర్వినియోగం జరిగాయని, విజిలెన్స్ విచారణలో అధికారులు సస్పెండ్ అయ్యారని గుర్తు చేశారు. బంగారు చీరల వ్యవహారం, తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడీ వంటి అనేక అవినీతి ఘటనలు వారి పాలనలోనే జరిగాయని, కోట్ల రూపాయల విలువైన తలనీలాలు అక్రమంగా విదేశాలకు తరలించిన కేసులు కూడా ఉన్నాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆలయంలో ఫీడ్‌బ్యాక్ బుక్స్ ఏర్పాటు చేయగా 99 శాతం సానుకూల స్పందన వచ్చిందని మంత్రి చెప్పారు. ఈసారి దుర్గమ్మ ఆలయానికి 16 లక్షల మంది భక్తులు వచ్చినా, వీఐపీ దర్శనాలు తగ్గించడంతో తోపులాట లేకుండా దర్శనం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్, ఫాస్ట్‌ట్యాగ్ డేటా ఆధారంగా కుట్రదారులను క్షణాల్లో పట్టుకుంటున్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దేవుడి పట్ల భయం, భక్తితో వ్యవహరించాలని, ఆలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, దేవుడు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీకి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుణ్ని కోరుకుంటున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

# టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచితే కఠిన చర్యలు.. ప్రైవేట్ ట్రావెల్స్ కు ఏపీ రవాణా శాఖ వార్నింగ్

- మొదటి పేజి తరువాయి

విషయంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించవద్దని, ఆర్టీసీ ఛార్జీలకన్నా 50 శాతం గరిష్ఠంగా పెంచుకోవచ్చని తెలిపింది. అంతకుమించి ధరలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ రవాణా శాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా పేర్కొన్నారు. ధరల పెంపునకు సంబంధించి నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు.ఈ నెల 18 వరకు అన్ని జిల్లాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభి బస్, రెడ్ బస్ వంటి యాప్‌ల ద్వారా కూడా ఆయా ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు ఎంత టికెట్ ధరలు వసూలు చేస్తున్నాయో పర్యవేక్షిస్తున్నామని, అధిక ధరలు ఉంటే కేసులు పెడతామని చెప్పారు. అధిక ధరలు వసూలు చేస్తే ప్రయాణికులు ఫిర్యాదు చేసేందుకు హెల్ప్‌లైన్ నంబరు 9281607001ను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెంబర్ ను అన్ని బస్సుల్లో డిస్ ప్లే చేసేలా ట్రావెల్స్ యజమానులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు.

# అమ్మవారి ఆలయంలో అపశృతులు జరుగుతున్నాయి... వెంటనే ఆలయ శుద్ధి చేయండి

- మొదటి పేజి తరువాయి

ప్రకటన విడుదల చేస్తూ ఆలయ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రచారంపై చూపిస్తున్న శ్రద్ధ ఆలయ పవిత్రతను కాపాడడంలో ఎందుకు కనిపించడం లేదని ఈవోను ఉద్దేశించి పోతిన మహేశ్ ప్రశ్నించారు. కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వరుస ఘటనలు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆలయంలో శుద్ధి కార్యక్రమం చేపట్టాలని, వైదిక కమిటీ, సెక్యూరిటీ వ్యవస్థలు ఏం చేస్తున్నాయని నిలదీశారు. తనిఖీలు గాలికి వదిలేశారా? అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా పోతిన పలు అంశాలను ప్రస్తావించారు. అమ్మవారి ఆలయంలో కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల అమ్మవారికి చీకట్లోనే నైవేద్యం సమర్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే అన్న ప్రసాదంలో పనిచేసే కార్మికులకు రోజువారి వేతనం తక్కువగా చెల్లిస్తున్నారని, దీనిపై వారు ఆలయంలోనే ఆందోళనకు దిగిన ఘటనను గుర్తు చేశారు. విశిష్ట పూజలకు ఉపయోగించే పాలల్లో పురుగులు కనిపించడం, అమ్మవారి గర్భగుడికి అతి సమీపంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో వరుసగా అపచారాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనికి పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అవినీతే కారణమని ఆయన వ్యాఖ్యానించారు. కనకదుర్గ ఆలయంలో కమిషనర్ కొన్ని నిర్ణయాలను వ్యతిరేకించినా, ఈవో మాత్రం కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అలాగే తిరుమలలో కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే అపశృతులు జరుగుతున్నాయని పోతిన అన్నారు. మద్యం, మాంసాహారం, చెప్పులతో ఆలయ ప్రాంగణంలోకి రావడం, తొక్కిసలాటలు, ప్రాణనష్టం వంటి ఘటనలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

అటు, టీటీడీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి ఆలయ అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తూ రాజీనామా చేయడం, తిరుమలలో పరిస్థితి ఎలా ఉందో హిందూ భక్తులకు అర్థమయ్యేలా చేస్తోందని పోతిన మహేశ్ వ్యాఖ్యానించారు.

# మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?

వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు అనూహ్య రీతిలో అరెస్ట్ చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కారకాస్‌లోని ఆయన నివాసంపై గత వారం మెరుపుదాడి చేసి, మదురోను పట్టుకుని న్యూయార్క్ జైలుకు తరలించారు. ఈ ఘటన అమెరికా-రష్యా సంబంధాలపై కొత్త చర్చకు దారితీసింది. మదురో అరెస్ట్‌ను ఉద్దేశించి, "ఒక నియంతతో ఇలాగే వ్యవహరించాలి, తదుపరి ఏం చేయాలో అమెరికాకు తెలుసు" అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే, జెలెన్‌స్కీ అభిప్రాయంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విభేదించారు. పుతిన్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం రాదని స్పష్టం చేశారు. "పుతిన్ విషయంలో నేను చాలా నిరాశకు గురయ్యాను. కానీ, ఆయనతో మాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉన్నాయి. ఆయన్ను బలవంతంగా పట్టుకోవాల్సిన అవసరం వస్తుందని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ, తాను ఇప్పటికే 8 యుద్ధాలను పరిష్కరించానని గుర్తుచేశారు. "గత నెలలోనే 31,000 మంది చనిపోయారు. వారిలో చాలామంది రష్యా సైనికులే. రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా బలహీనపడింది. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భావిస్తున్నాను" అని ట్రంప్ తెలిపారు. గత వారం అర్ధరాత్రి కారకాస్ నగరంపై అమెరికా యుద్ధ విమానాలు ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపాయి. ఆ వెంటనే రంగంలోకి దిగిన అమెరికా అత్యంత రహస్య దళం 'డెల్టా ఫోర్స్', నిద్రిస్తున్న మదురోను అదుపులోకి తీసుకుంది. అక్కడి నుంచి ఆయన్ను యూఎస్ఎస్ జిమా అనే భారీ యుద్ధ నౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించారు. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టగా, ఆ దేశ చమురు ఎగుమతులపై పట్టు సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది.

# నదీగర్భం అంటూ జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

అందుకే అమరావతిలో సెక్రటేరియట్ ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయని చెప్పారు. ఎంతో దూరదృష్టితో అమరావతి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టారని కొనియాడారు.

# నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్

- మొదటి పేజి తరువాయి

సంస్థ (సీబీఐ) ఆయనకు సమన్లు జారీ చేసింది. గతేడాది జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ కేసులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్నారు. సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు, సమయపాలన వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నిర్వహించిన బహిరంగ సభలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా జనం తరలిరావడం, జన నియంత్రణ ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తీవ్ర తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నిష్పక్షపాత విచారణ కోసం ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి బదిలీ చేసింది.

అప్పటి నుంచి దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ, నవంబర్ 25న పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఇతర ముఖ్య నేతలను విచారించింది. డిసెంబర్ 4న కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేలంను కూడా రెండు గంటల పాటు ప్రశ్నించి, సభకు ఇచ్చిన అనుమతులపై ఆరా తీసింది. ఇప్పుడు నేరుగా విజయ్‌ను విచారించడం ద్వారా సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కీలక సమాచారం రాబట్టి, బాధ్యులను గుర్తించాలని సీబీఐ భావిస్తోంది.

## వివేకానంద జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



నాగల్ గిద్ద పెన్ పవర్ జనవరి 10 :
నాగల్ గిద్ద మండల పరిధిలోని ముక్తపూర్ గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ సుభాస్ చంద్రబోస్, నాగల్ గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్ రావు పటేల్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేసినారు.ముక్తపూర్ గ్రామ సర్పంచ్ సుభాస్ చంద్రబోస్, నాగల్ గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మాణిక్ రావు పటేల్ మాట్లాడుతూ యువత వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని క్రీడల్లో చురుగ్గా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని కోరారు

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# ఆదర్శలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## -సంప్రదాయం--స్ఫూర్తి సమ్మేళనంగా విద్యార్థుల పండుగ వేడుకలు






గోకవరం, పెన్ పవర్ జనవరి 10 :
గోకవరం మండలం కొత్తపల్లిలోని ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు ఆదర్శ హై స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను విద్యార్థిని--విద్యార్థులతో సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేలా నిర్వహించినట్లు హెడ్ మాస్టర్ జల్లూరి సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రపంచంలో అతి చిన్న వయసులో రెండవ పర్వతారోహికుడిగా గుర్తింపు పొందిన, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న విశ్వనాథ్ కార్తికేయ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక సందేశం అందించారు. ఆయన జీవన ప్రయాణం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వైస్ ప్రిన్సిపల్ సుజిని పేర్కొన్నారు.వేడుకలకు ముందుగా ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు, సెక్రటరీ నాగమణి, డైరెక్టర్లు హారిక సంతోష్, ప్రవల్లిక సంతోష్ చేతుల మీదుగా భోగిమంటలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు భోగిపళ్ళు వేయడం, సెక్రటరీ నాగమణి చేతుల మీదుగా పాలు పొంగించి పరమాన్నం చేయడం ద్వారా సంక్రాంతి సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేశారు. ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తదనంతరం విద్యార్థులు కోలాటం, గాలిపటాలు ఎగరవేయడం, ఫుడ్ ఫెస్టివల్ వంటి సాంప్రదాయ--సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డా. త్రినాధరావు తెలిపారు.చివరగా ముఖ్య అతిథి విశ్వనాథ్ కార్తికేయను ఆదర్శ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అలాగే ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సెక్రటరీ బోడా ప్రకాష్ దంపతులు, గత సంవత్సరం నుంచి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతులు నిర్వహిస్తున్న ఆదర్శ డైరెక్టర్ కే. సంతోష్ను కూడా ప్రత్యేకంగా సత్కరించినట్లు కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

# దళితుల్ని జగన్ అనగదొక్కితే చంద్రబాబు ఆదరిస్తున్నాడు

## - ఎస్సి సెల్ అధ్యక్షులు రవి



పలమనేరు,పెన్ పవర్, జనవరి 10,
దళితుల్ని జగన్ అనగదొక్కితే చంద్రబాబు ఆదరిస్తున్నాడని గంగవరం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రవి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాస్క్ అడిగిన పాపానికి జగన్మోహన్ రెడ్డి వేధింపులకు గురై ప్రాణాలు కోల్పోయిన దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ కుటుంబానికి చంద్రబాబు అండగా నిలబడ్డాడు.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. రెండురోజుల క్రితం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సుధాకర్ కుటుంబానికి రూ.1 కోటి ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా ఆయన కుమారుడు సి.కె.లలిత్ ప్రసాద్ కు స్పెషల్ ప్రమోషన్ కింద డిప్యూటీ తహశీల్దార్గా పదోన్నతి కల్పిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.గతంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది,ఆ కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొందన్నారు.దేనిని బట్టి చూస్తే రాష్ట్రంలోని దళితులకు బాగా అర్థం అయింది ఏమిటంటే..
ముఖ్యమంత్రికాక మునుపు,ఆతర్వాత సమావేశాల్లో నా ఎస్సీ,ఎస్టీ,నా బీసీలు అని మాట్లాడుతాడు, చేతల్లో మాత్రం దళితులు,బీసీ లంటే జగన్మోహన్ రెడ్డికి చాలా చులకన,వాళ్లను కేవలం ఓటు బ్యాంకుగా చూసాడే తప్ప కనీసం మనుషులుగా కూడా చూడలేదు.అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండీ రాష్ట్రంలోని దళితులకు ఎన్నో అభివృద్ధి,సంక్షమ కార్యక్రమాలు నిర్వహించి,సమాజంలో దళితులకు ఒక మంచి స్థానాన్ని నిలపడానికి ఎంతో కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని,అదేవిధంగా జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపించే కార్యక్రమాన్ని దళితుల నుండే మొదలు కావాలని ఆయన కోరారు.

## ఓటేరు కాలువ వీధిలో

# పారిశుధ్య సంక్షభం

### - రోడ్లపై బాత్రూం నీళ్లు, దోమల దండయాత్ర -మున్సిపాలిటీ నిర్లక్ష్యరౌ ప్రజల ఆరోగ్యంపై ముప్పు







శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి, 10 :
శ్రీకాళహస్తి పట్టణంలోని ఓటేరు కాలువ వీధిలో తీవ్ర పారిశుధ్య సమస్యలు నెలకొన్నాయి. ఇళ్ల నుంచి వెలువడే బాత్రూం నీటిని సరైన పైప్‌లైన్ ద్వారా కాలువకు మళ్లించకుండా నేరుగా రోడ్డు మీదకు వదిలేస్తుండటంతో వీధి మొత్తం మురికి నీటితో నిండిపోతోంది.నీరు నిలిచిపోవడంతో చీకటి పడితే దోమల బెడద, పగలు ఈగల కలకలం తీవ్రంగా మారింది. కాలువలు చెత్తతో నిండిపోవడంతో నీరు వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేకుండా నిలిచిపోతుండటం వల్ల పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది.ఈ వీధిలో చిన్నపిల్లలు ఎక్కువగా ఉండటంతో వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే ఆందోళన స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు.తక్షణమే కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టి, మురుగు నీరు రోడ్లపైకి రాకుండా సరైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరుకు కృషి చేస్తా.

## -వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ కు తిరుపతి ఎంపీ భరోసా

తిరుపతి/పెన్ పవర్/జనవరి 10
దేశవ్యాప్తంగా వెటరన్ జర్నలిస్ట్ లకు జాతీయ పెన్షన్ సాధన కోసం తన వంతు కృషి చేస్తా నని తిరుపతి యంపి డా.మద్దెలగురుమూర్తి పేర్కొన్నారు. శనివారం తిరుపతి లో ఆయన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డా. టి.జనార్దన్, ఎపి వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నరేంద్ర రెడ్డి, ఆర్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పి. వి. రవికుమార్ లు కలసి ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు సీనియర్ జర్నలిస్ట్ లకు పెన్షన్ అందజేస్తూ పలు సంక్షమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. గత సంవత్సరం ఆగష్టులో కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రంలో జరిగిన సీనియర్ జర్నలిస్ట్స్ ప్రథమ జాతీయ మహా సభలో వెటరన్స్ కు సామాజిక భద్రత క్రింద ఆదుకోవాలని దానికై జాతీయ సమగ్ర పెన్షన్ విధానం అమలు చేస్తూ నెలకు కనీసం ?25 వేలు మంజూరు చేయాలని తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. కరోనా సమయంలో రద్దుచేసిన రైల్వే పాసులు పునరుద్దరించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి సత్వరం గతంలో లాగా రాయితీ పాసులు అందజేయాలని కోరారు. అలాగే జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా వర్తింప చేసి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్ట్ లను ఆదుకొనేందకు మీడియా కమిషన్ ఏర్పాటు చేసి వేజ్ బోర్డు సిపార్సులు పటిష్టం గా అమలు కు కృషి చేయాలని తెలిపారు. ఈ డిమాండ్స్ పట్ల ఎంపీ సానుకూలంగా స్పందించి రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో జర్నలిస్ట్ ల సమస్యలు సభదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

# హిందీ టాలెంట్ టెస్ట్‌లో ఆరె జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల సత్తా

## -ఆరుగురు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత



శ్రీ కాళహస్తి , పెన్ పవర్, జనవరి, 10 :
ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో హిందీ సేవా సదన్ నిర్వహించిన హిందీ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ఆరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొనగా, ఆరె జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.
6వ తరగతి విద్యార్థిని దేవి 72 మార్కులు,
7వ తరగతి విద్యార్థిని ఝాన్సీ 92 మార్కులు,
8వ తరగతి విద్యార్థులు వెంకటేష్, ముకుంద తలా 84 మార్కులు,
9వ తరగతి విద్యార్థిని కృష్ణవేణి 82 మార్కులు,
10వ తరగతి విద్యార్థిని మాధవిశ్రీ 81 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.
జనవరి 25వ తేదీన జిల్లా స్థాయిలో తదుపరి పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు, జనవరి 26వ తేదీన విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా స్వర్ణ, రజిత, కాంస్య పతకాలు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామి నాయుడు తెలిపారు.
ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మల్లికార్జున నాయుడు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సయ్యద్ సుభాని భాషను పరామర్శించిన -కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

బోగోలు పెన్ పవర్ జనవరి 10
కావలి నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సుభాని భాష చెన్నై విజయ హాస్పిటల్‌లో కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం నెల్లూరులోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.సయ్యద్ సుభాని భాష ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, వైద్యులు సూచించిన విధంగా చికిత్సను పాటిస్తూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగలవరం సింగిల్ విండో అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు, ఐటీడీపి అధ్యక్షులు గోచిపాతల సంజయ్, కండ్లగుంట మధు బాబు నాయుడు, పులిందల వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు

# అభాగ్యులకు అండగా స్వేచ్ఛ ఫౌండేషన్ - ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు అల్పాహార వితరణ







శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, జనవరి ,10 :
ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ఉన్న ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ నందు స్వేచ్ఛ ఫౌండేషన్ వాలంటీర్ల పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, వికలాంగులకు ఉదయం అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మాట్లాడుతూ, సంవత్సరంలో ఒక్కరోజైనా పుట్టినరోజు సందర్భంగా వృథ ఖర్చులు చేయకుండా, అనాథలు, వికలాంగులు, నిరాశ్రయులకు అన్నదానం చేయాలని సూచించారు. అలాంటి సేవల ద్వారా వారి ఆశీర్వాదం పొందడం జీవితానికి మేలుకలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు శైలజ,రాజేష్, సాయి లత, ప్రవళికతో పాటు ఓల్డ్ ఏజ్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు. స్వేచ్ఛ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వృద్ధులు ప్రశంసించారు.

# ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల వెల్లువ

-బుచ్చిరెడ్డి పాలెం మండలం నాగాయ గుంట పంచాయతీలో 70 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు.

- ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం.- ప్రజా అవసరాలు తీర్చే మంచి ప్రభుత్వం మాది.

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు.

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 10.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ గార్ల కృషి ఫలితంగానే
ఇఫ్కో కిసాన్ సెజ్ టాటా గ్రూప్ 6 వేల 675 కోట్లతో పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చింది అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డి పాలెం మండలం నాగాయగుంట పంచాయతీలో దాదాపు 70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనందుకు విచ్చేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో నాగాయ గుంటలో గ్రామంలో 30 లక్షల 50 వేల వ్యయంతో తాగునీటి వసతి కల్పించే పైప్ లైన్, మరో 15 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లతో పాటు
జల్ జీవన్ మిషన్ ద్వారా మరో 9 లక్షలు, జడ్పీ నుంచి 5 లక్షలు గ్రామాభివృద్ధికి వెచ్చించామన్నారు. అలాగే 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు (ఉపాధి హామీ పథకం) సిమెంట్ రోడ్లకు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అగ్రికల్చర్ శివరామకృష్ణారెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షుడు బత్తల హరికృష్ణ చేనేత సంఘం నాయకులు కేవీ శేషయ్య స్థానిక టిడిపి నాయకుడు చెంచయ్య చందు నారాయణ హజరత్ అయ్యా జనసేన బిజెపి నాయకులు చెప్పేది శ్రీనివాసులు పాల్గొన్నారు

# స్మగ్లర్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ అరెస్టు

-శాఖాపరమైన వ్యక్తులను ఉపేక్షించబోమన్న ఎస్పీ .

తిరుపతి/పెన్ పవర్/జనవరి 10
ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ టి. సత్తిరాజును టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి అధ్వర్యంలో ఏఎస్పీ శ్రీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో, డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన టీమ్ ఆ వ్యక్తి పై నిఘా పెట్టి, స్మగ్లర్లకు సమాచారం ఇస్తున్నట్లు విచారణలో తెలుసుకున్నారు. ఈ వ్యక్తి టాస్క్ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ (ఏఆర్)గా పని చేస్తూ స్మగ్లర్లకు సమాచార మిస్తున్నట్లు తగిన సాక్ష్యాలతో ధృకీకరించుకుని అరెస్టు చేశారు. ఇతనిపై క్రైమ్ నెంబరు 63-2025 కేసు నమోదు చేశారు. ఈ వ్యక్తి స్మగ్లర్లకు సమాచారం ఇస్తూ వారి నుంచి డబ్బు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన సమాచారం అధికారులకు తెలిసింది. దీంతో అధికారులు విచారించి, అతనిని అరెస్టు చేశారు. దీనిపై టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తప్పు చేస్తే శాఖాపరంగ కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనుమానాస్పదంగా కనిపించే ఉద్యోగులపైన కూడా నిఘా ఉంటుందని, ఉద్యోగులు నిజాయితీగా వ్యవహరించి తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.





# హిందూ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరించిన బీజేపీ నేత కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి ,10 :
శ్రీకాళహస్తి ఈ నెల 18 వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ప్రాంగణం లోని కళారాదన వేదిక రెండవ గేటు గాలిగోపురం వద్ద జరుగు హిందూ సమ్మేళనానికి శనివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ని కార్యక్రమానికి రావాల్సిందిగా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ హిందూ సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హిందూ బంధువులు వేలాదిగా తరలి రావాలని తెలియజేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రమ్యానంద భారతి మహాస్వామి ని పాల్గొంటారు,అని నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రెడ్డి,చేజర్ల హరి కృష్ణ,సురేష్ భువన్ కిషోర్,శేఖర్,గరికపాటి రమేష్ పాల్గొన్నారు.



# బొజ్జల సీజన్--2 మ్యాచ్ అనంతరం పాత్రికేయులతో ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి పెన్ పవర్ ,జనవరి,10 :
శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించిన బొజ్జల సీజన్--2 క్రికెట్ మ్యాచ్ విజయవంతంగా ముగిసిన అనంతరం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌కు చెందిన పాత్రికేయులతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్నేహపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు ఐక్యతను పెంపొందిస్తాయని, క్రీడా కార్యక్రమాలు యువతను మంచి దిశలో నడిపిస్తాయని అన్నారు. పాత్రికేయుల పాత్ర సమాజానికి మార్గదర్శకంగా ఉంటుందని కొనియాడారు. ఇదే సందర్భంలో బొజ్జల సీజన్--2 మ్యాచ్ నిర్వహణపై కొంతమంది సీనియర్ పాత్రికేయులకు చరవాణి ద్వారా సమాచారం అందించలేకపోయినప్పటికీ, పాత్రికేయుడు అంటే ఆహ్వానాలకే పరిమితం కాకుండా సమాచారం సేకరణే ప్రధానమని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ మ్యాచ్ క్రీడా ఉత్సాహంతో పాటు పాత్రికేయుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసిన కార్యక్రమంగా నిలిచింది.

# శ్రీ విద్యానికేతన్‌లో మంచు విష్ణు, గోవా మంత్రి మావిన్ గోడింహోకు ఘన సత్కారం





శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి,10 : నేడు శ్రీ విద్యానికేతన్ విద్యాలయం నందు సినీ నటుడు మంచు విష్ణు మరియు గోవా రాష్ట్ర మంత్రివర్యులు మావిన్ గోడింహో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరిని శాలువాలతో సత్కరించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములను భక్తిశ్రద్ధలతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ, శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం ఎంతో శాంతిని, ఆధ్యాత్మిక బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే విద్యా సంస్థలు విద్యార్థుల్లో విలువలు, సంస్కృతి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గోవా రాష్ట్ర మంత్రి మావిన్ గోడింహో మాట్లాడుతూ, శ్రీ విద్యానికేతన్ విద్యాలయం విద్యారంగంలో చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# "ఉపాధి హామీ ముద్దు.. జీ రామ్ జీ వద్దు" - కాంగ్రెస్ నిరసన




శ్రీకాళహస్తి,పెన్ పవర్,జనవరి,10 :
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఆ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉన్నదని, గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా ఏఐసీసీ,పీసీసీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ కేంద్రం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో పాటు నిబంధనలూ మార్చిందని, ఈ చర్యలను నిరసిస్తూ మహాత్మాగాంధీ నరేగా బచావో సంగ్రామం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు, రాష్ట్రంలో కొత్త చట్టం కారణంగా దాదాపు 75 లక్షల మంది ఉపాధి కోల్పోతారన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా 13 కోట్ల మంది పని చేస్తున్నారని, వీరందరినీ ఉపాధికి దూరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మాట్లాడుతూ కొత్తం చట్టం, పాత ఉపాధి హామీ చట్టానికి పూర్తి విరుద్ధంగా ఉందని కేంద్రం నిర్ణయించిన గ్రామాల్లోనే ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. నిధుల విడుదల విషయంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. లోటు బడ్జెట్ కలిగిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారాన్ని వేయడం వల్ల పథకం సక్రమంగా అమలయ్యే అవకాశం లేదన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మాస్, అరుణ్, చరణ్, మహేష్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు మందు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన మహిళ అరెస్ట్

తిరుమల/పెన్ పవర్/జనవరి 10

జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు ఐపీఎస్. గారి ఆదేశాల మేరకు, తిరుమలలో భక్తుల భద్రత దృష్ట్యా చేపట్టిన కట్టుదిట్టమైన నిఘా మరియు దర్యాప్తు చర్యలలో భాగంగా, మత్తు మందు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన మహిళను తిరుమల × టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

తిరుపతి పట్టణం, పాత మున్సిపల్ ఆఫీస్ వెనుక వీధిలో నివాసం ఉంటున్న తిరుపతి రాధాకృష్ణ విజయ (63 సం.రాలు) అను వృద్ధ మహిళ, శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం నిమిత్తం తేదీ: 02-01-2026 న తిరుమలకు చేరుకుని సర్వదర్శనం క్యూలైన్‌లో వెళ్తున్న సమయంలో ఒక అనుమానిత మహిళ పరిచయం చేసుకుంది. తదనంతరం, తేదీ: 03-01-2026 ఉదయం, వైకుంఠం క్యూలైన్--×× (వాజ-××) లోని కంపార్ట్మెంట్ నం.20 నందు, సదరు అనుమానిత మహిళ బాధితురాలికి మత్తు మాత్ర ఇచ్చి, ఆమె మత్తులోకి వెళ్లిన సమయంలో ఆమె మెడలో ఉన్న సుమారు 60 గ్రాముల బరువు గల బంగారు తాళిబొట్టు చైన్‌ను దొంగతనంగా తీసుకొని పరారైంది.

ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు, తిరుమల × టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.1/2026 బ/o 123, 303(2) దీచీా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితురాలి అరెస్ట్ వివరాలు :**

పోలీసుల సాంకేతిక విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన



మరియు సమాచార సేకరణ ఆధారంగా, ఈ కేసులో నిందితురాలిగా గుర్తించిన

నాగిశెట్టి నాగరత్నమ్మ (45 సం.రాలు) భర్త పేరు : నాగిశెట్టి సుబ్రమణ్యం నివాసం : కప్పల్లి గ్రామం, శ్రీనివాసపురం తాలూకా, కోలారు జిల్లా, కర్ణాటక రాష్ట్రం అను మహిళను 10-01-2026 న, తిరుమల ఎ కాంప్లెక్స్ బాత్రూంల సమీపంలో, తిరుమల × టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ జ. చలపతి గారి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తి:**

నిందితురాలి వద్ద నుండి

సుమారు 57 గ్రాముల బరువు కలిగిన బంగారు తాళిబొట్టు చైన్, (బంగారు పతకం, గిన్నె బొట్టు, కాసులు, గుండ్లు, మామిడి పండు, అరటి గుత్తి, ముత్యం, పగడము కలిగి ఉన్నది) ను స్వాధీనం చేసుకొని, నిందితురాలిని చట్ట ప్రకారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులను గౌరవ తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు ఐపీఎస్., గారు అభినందించారు.

**భక్తులకు సూచన :**

తిరుమల దర్శనానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా ఒంటరిగా వచ్చే వృద్ధ మహిళలు, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 112 నెంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తిరుమల పోలీసులు సూచించారు

# కర్నూలుజిల్లా.అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌పెద్దకడుబూరు,

**డిజిపి చేతుల మీదగా అవార్డు అందుకున్న డీఐజీ. ఎస్పి. డి. ఎస్పి. భార్గవి. సీఐ మంజునాథ్. ఎస్సై నిరంజన్ రెడ్డి. జిల్లా పోలీస్ శాఖను డీఐజీ అభినందనలు తెలిపారు**

ఎమ్మిగనూరు పెన్ పవర్ జనవరి 10.

పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గాఎంపికైంది.డీజీపీ నుండి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్,డిఎస్పీ భార్గవి,సిఐ మంజునాథ్,ఎస్సై నిరంజన్ రెడ్డి.పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైంది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించింది. 2025 వ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తమ పోలీసు స్టేషన్ గా కర్నూలు జిల్లా లోని పెద్దకడుబూరు పోలీసుస్టేషన్ గా ప్రకటించారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును శుక్రవారం విజయవాడ మంగళగిరిలో ఏపీ హెడ్‌క్వార్టర్‌లో రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ చేతుల మీదుగా డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ఏ. మంజునాథ్ పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి అందుకున్నారు.డీజీపీ.వీరినిఅభినందించారు.జాతీయ





స్థాయిలో అత్యంత ప్రతిష్టా త్మక అవార్డును అందుకోవడం జిల్లా పోలీస్‌శాఖకుగర్వకారణమని కొనియాడారు.టెక్నాలజీని వినియోగించి లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని డీజీపీ సూచించారు.డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూనేరాల అదుపు, నేర నియంత్రణ,సీసీ కెమెరాలు, త్వరితగతిన కేసుల దర్యాప్తు మొదలైన వాటి వల్ల ఈ అవార్డుకు పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్‌కుఎంపికైందన్నారు.పెద్దకడుబూరు పోలీసులు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యల్లో బాగా చురుగ్గా పనిచేశారన్నారు.

ఈ కారణంగా అవార్డు దక్కింది. దేశంలో పది పోలీసు స్టేషన్‌లు ఈ అవార్డులకు ఎంపిక కాగా, రాష్ట్రం నుంచి పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ కు ఆ ఘనత దక్కిందని , కేంద్రం హెూం శాఖ అవార్డుకు పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ ఎంపిక కావటం గర్వంగా ఉంది.సమష్టి కృషితోనే సాధ్యమైంది అని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ కి, ఎమ్మిగనూరు డిఎస్పీ, కోసిగి సిఐ,పెద్దకడుబూరు ఎస్సై, సిబ్బందికి పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం అభినందనలు తెలిపారు.

# మద్దికేర గ్రామంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం దగ్గర రెండు ఆవులు గురుతెలియని వ్యకులు దొంగలించారు

పెన్ పవర్ జనవరి 10. తుగ్గలి న్యూస్ రిపోర్టర్ బి శనివారం మండలమైన మద్దికేర గ్రామంలోశ్రీ శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయానికి చెందిన గోశాలలో ఉన్న ఆవులను

09.01.2026 శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు రెండు ఆవులు ఎత్తుకెళ్లిన ఘటన పై తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ, హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలోశనివారం మద్దికేరలోని స్థానిక ఎస్ఐ హరిత గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూదేవాలయానికి చెందిన గోశాలలో ఉన్నటువంటి రెండు ఆవులను దొంగిలించడం అనేది కేవలం చోరీ కాదు, గోమాతలను తీసుకెళ్లడం చెట్టరీత్యా ప్రధానమైన నేరం కాబట్టి ఇందుకు సంబంధించిన దుండగులను వెంటనే సీసీ.టీవీ ఆధారాలతో గుర్తించి అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా



నిందితులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, గ్రామ ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకుని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,దేవాలయాల వద్ద భద్రతను పెంచాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ పూనా పత్తికొండ బిజెపి మండల అధ్యక్షుడు కారణం నరేష్ జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య ఓ బిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాంపల్లి రంగయ్య శ్రీనివాసులు మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు మనోహర్ చౌదరి మాలేకరు వీరేష్. మల్లికార్జున. రామచంద్ర. రంగనాథ్. వినోద్.గోపాల్ జిలకర్ర సభ్యులు రామ్మోహన్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంక్రాంతిపండగకు.బుట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ఎమ్మిగనూరు పెన్ పవర్ జనవరి 10.

సంక్రాంతి సంబరాలకు రంగుల జాతర బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలుమన గ్రామీణ సంస్కృతికి ప్రాణమైన ముగ్గుల కళను పరిరక్షస్తూ, సంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని మరింత ఆనందంగా మలిచే ఉద్దేశంతో బుట్టా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వైభవోపేతంగా ముగ్గుల పోటీలు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడుతున్నాయి.బి ఈ పోటీల ద్వారా తర తరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ ముగ్గుల కళకు గౌరవం కల్పించడం, మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించడం, సంక్రాంతి పండుగ సంబరాలను ప్రజల మధ్య మరింత ఉత్సాహంగా జరుపుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.బి కార్యక్రమ వివరాలుతేదీ: 13-01-2026 సమయం: ఉదయం 10.00 గంటలకుస్థలం: బుట్టా ఫౌండేషన్ వారి కార్యాలయం, శిల్ప ఎస్టేట్, ఎమ్మిగనూరు కావున ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరూ, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, తమ కళా ప్రతిభను ప్రదర్శిస్తూ, ఈ సంక్రాంతి వేడుకలను మరింత ఘనంగా విజయవంతంచేయవలసిందిగా బుట్టా ఫౌండేషన్ వారు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.ఆకర్షణీయమైనన.గదుబహుమతులు.వె ఐదటి బహుమతి ?20,000-రెండవ బహుమతి.15,000/-మూడవ బహుమతి 10,000/- మీ అమూల్యమైన హాజరు, చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమ విజయానికి దోహదపడుతుందని ఆశిస్తున్నాం






# సమస్యలన్నీ కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ 10.

బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 17 వ వార్డు లో నిర్వహించినటువంటి "ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారని, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి, రోడ్లు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు, పింఛన్ల మంజూరు, అమ్మవారి దేవాలయం, తల్లికి వందనం, తోపుడు బండ్లు, అర్జీలను, స్వీకరించడం జరిగిందని,ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి , ఆ సమస్యలన్నీ కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, చైర్పర్సన్ తెలియజేశారు.. ప్రతి వార్డులో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు..ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, పరిష్కరించాలని చైర్పర్సన్ తెలియజేశారు...ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ పటాన్ నస్రిన్, 17వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, చేనేత డైరెక్టర్ తాళ్ల స్వామి ,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ,క్లస్టర్ ఇన్చార్జిలు, ఇప్పిగుంట సుధాకర్ రెడ్డి, రామానాయుడు, టిడిపి,బిజెపి, జనసేన, నాయకులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు..



# బుచ్చి శాంతినగర్ లో కార్డెన్ సర్చ్



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 10.

బుచ్చిరెడ్డిపాలెం పట్టణం లోని శాంతినగర్ లో డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్డెన్ సర్చ్ ఎస్పీ సౌజన్య గారి ఆదేశాల మేరకు 60 మంది పోలీస్ సిబ్బందితో కలిసి ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించబడినది.సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనదారులను ఇంటింటికి వెళ్లి పరిశీలించి సరైన పత్రం లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్టేషన్లో ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా 29 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈనాటి యువత గంజాయి బానిసైన యువత శాంతినగర్ లో పలు నేరాలకు పాల్పడుతున్నారని. ఇవ్ టీజింగ్లు చేస్తున్నారని. అత్యధికంగా రౌడీ షీటర్లు కూడా ఈ శాంతినగర్ లోనే ఉన్నారని మా దృష్టికి రావడంతో ఎస్పీ గారు తక్షణమే ఈ కార్టూన్ సర్చ్ చేయాలని మాకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుచ్చి సీఐ శ్రీనివాసులు రెడ్డి ఎస్సై సంతోష్ రెడ్డి సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు . ప్రతి రోజు రాత్రి 10 దాటిన తర్వాత ఎవరు బుచ్చిరెడ్డిపాలెంలోని బస్టాండ్ సెంటర్లో గుంపులుగా ఉండకుండా చూస్తామన్నారు. బుచ్చిరెడ్డిపాలెం లోని మండలంలో ఎక్కడైనా గంజాయి మత్తులో తిరుగుతూ అసభ్యకరమైన చేష్టలు చేస్తూ ఎక్కడైనా కనపడితే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు

# బికెఎంయు రాష్ట్ర సదస్సుకు భారీగా కదిలిన వ్యవసాయ కార్మిక సంఘాలు

కోడుమూరు పెన్ పవర్ జనవరి 10.

కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భావనంలో జరిగిన బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లడం జరిగింది. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గం నుండి అధికసంఖ్యలో కదిలారు. కోడుమూరు మండలం నుండి కోడుమూరు, వర్కూర్, కృష్ణపురం, గ్రామాలనుండి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు తరలివెల్లగా, గూడూరు మండలం లోని గూడూరు, గుడిపాడు, చనుగొండ్ల గ్రామాల గ్రామాల నుండి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు తరలి వచ్చారు. సి బెళగల్ మండలంలోని పోలకల్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు తరలివెళ్లి రాష్ట్ర సదస్సును జయప్రదం చేశారు. ఏపీ వ్యవసాయ గ్రామశాఖలు గల గ్రామాల నుండే ఆటోలకు బికెఎం యు బ్యానర్లను కట్టుకొని కదిలిరావడం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. నియోజవర్గం నుండి తరలివచ్చిన 60 మంది వ్యవసాకార్మికులతో పెంచికలపాడు గ్రామ శివార్లల్లో జాతీయ ఉపాధి హామీ చట్టంను తీసేసి జి రాం జి పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు రోజుకు కనీస వేతనం రూ 800/ చెయ్యాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు ఉపాధిహామీ పథకం లో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, వ్యవసాయ కార్మికసంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మునిస్వామి, శేషుకుమార్, సిపిఐ మండల కార్యదర్శి రాజు, ఏఐటియుసి మండల నాయకులు రాముడు, ఓబులేసు, విగ్నేష్,బెళగల్ హమాలీసంఘం నాయకులు శేషు, పక్కీరన్న,వర్కూర్ కార్యదర్శి మునిస్వామి, గోవిందు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొళాయిల రాముడు,అలీసా, రుద్రప్ప,రామాంజనేయులు, గోవిందు, ఈశ్వరయ్య ఆచారి, పెద్దయ్య, శ్రీనివాసులు, బుగిడే కృష్ణ, సులోచనమ్మ, నాగేష్, మురళి, గూడూరు ఏపీ లక్ష్మన్న, బాలు, శరత్, గిరి, జెట్ శ్రీను, వీరేంద్ర, రామాంజి,నాగరాజు,చనుగొండ్ల గ్రామ నాయకులు అది, బాలు, రామాంజి, రహిమాన్ గుడిపాడు నాయకులు దస్తగిరి, నడిపన్న, సురేష్, పోలకల్ నాయకులు హనుమంతు, రాజు, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పాములపాడు ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెన్ పవర్ జనవరి 10.పాములపాడు:-ఈరోజు పాములపాడులోనీ, జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నందికొట్కూరు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తరిగోపుల నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కురువ.ఎల్లయ్య,
ఎస్సై- పి.తిరుపాలు హాజరయ్యారు.
మొదటి బహుమతికి స్పాన్సర్లుగా
జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కురువ రమేష్, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్.గోపాల్, మమతా క్లినిక్ డాక్టర్ ఎం.రాజు పాల్గొన్నారు.
రెండో బహుమతికి స్పాన్సర్లుగా
ఎస్విఎల్ రంజిత్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ కురువ నాగరాజు,మూడో బహుమతికి స్పాన్సర్లుగా
టైలర్ లింగారెడ్డి, డిష్ రామచంద్ర వ్యవహరించారు.
ఈ సందర్భంగా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణకొట్కూరు వర్సెస్ లింగాల మధ్య జరిగిన ఇనాగ్రేషన్ మ్యాచ్‌కు రిబ్బన్ కటింగ్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి, క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు
కురువ వెంకటేశ్వర్లు, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ, వీరారెడ్డి, వెంకటస్వామి, తిమ్మయ్య, బాలస్వామి, యోహాన్, లోకేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామ సుబ్బయ్య,పి.హుసేన్ భాష, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ జాల కృష్ణుడు, చెలిమిళ్ళ దేగల.లోకేశ్వరుడు,



తదితరులు పాల్గొన్నారు.
అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుల సంక్షమానికి వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కలెక్టర్ రాజాబాబు







పొదిలి, పెన్ పవర్ జనవరి 10.
రైతుల సంక్షమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు చెప్పారు. శనివారం ఆయన పొదిలి మండలం దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాలను సమగ్రముగా సర్వే చేసి ఖచ్చితమైన హద్దులతో పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే ప్రక్రియను ఆదివారం నాటికి ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాస్ పుస్తకంలో ముద్రించిన వివిధ అంశాలను రైతులకు స్వయంగా కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. హక్కుదారుని పేరు, భూమి స్వభావము, విస్తీర్ణము, దాన్ని తెలిపేలా మ్యాపును పొందుపరిచిన తీరును, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు

# ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

## -పలు ప్రాంతాలు పరిశీలన

గుడ్లూరు, పెన్ పవర్ జనవరి 10.
నియోజకవర్గ అభివృద్ధి అంటే కేవలం హామీలు కాదౌ ప్రజా సమస్యలను నేరుగా చూసి పరిష్కరించడమే నిజమైన నాయకత్వం. ఈ మాటలను ఆచరణలో చూపించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు. గుడ్లూరులో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తతో పరిసరాలు దుర్గంధంగా మారాయి. నాలాల శుభ్రత లేమితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట కలిగేలా చేశారు.
సర్వ సభ్య సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పారిశుధ్య పనులను పర్యవేక్షస్తూ... అధికారులను పరుగులు పెట్టించి మరీ పనులు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు, పంచాయతీ సిబ్బంది గుడ్లూరు శివార్లలోని ప్రధాన వీధులు, కాలనీలు, మురుగు కాల్వలలో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఇప్పటివరకు ఎవరు పట్టించుకోని ప్రాంతాల్లో కూడా శుభ్రత పనులు చేపట్టడం ప్రజల్లో విశేష స్పందనకు కారణమైంది. పారిశుధ్య కార్మికులను సమన్వయం చేస్తూ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే పరిశీలించడం నిజమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. నియోజకవర్గంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రజలు చేసిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని తక్షణమే చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. శుభ్రత పనులు పూర్తయ్యాక గుడ్లూరు గ్రామంలో దుర్గంధం









తగ్గి,పరిసరాలు పరిశుభ్రంగా మారాయి.దీనిపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛతే సేవ అనే భావనతో గ్రామీణాభివృద్ధికి నిబద్ధత చూపుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కందుకూరు నియోజకవర్గంలో
అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం ముందుకు తీసుకెళ్తున్నారన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తం అవుతుంది. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తొలుత దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి దుకాణ దారుడు దుకాణం ముందు ఒక టబ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గుడ్లూరు కందుకూరు రోడ్డు,బస్టాండ్ సెంటర్, ప్రధాన బజారు, ఎస్ డబ్యూ పిసి సెంటర్ తదితర ప్రాంతాలను పరిశీలించి ఏ విధంగా చేస్తే అభివృద్ధి జరుగుతుందో గ్రామ నాయకులతో కలిసి డిఎల్పిఓ కృష్ణమోహన్, ఎంపీడివో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ లు చర్చించారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, కందుకూరు డీఎల్పీవో కృష్ణమోహన్, పంచాయతీసెక్రటరీ నరేష్, గుడ్లూరు సొసైటీ ఛైర్మన్ దామా వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, మేకపోతుల రాఘవులు, కందుల నాగరాజు,పాలకీర్తి బ్రహ్మయ్య సర్పంచ్ శంకర్, ఎయిర్టెల్ దుకాణదారులు ఎయిర్టెల్ చిన్న ,మణి, శేషు , బిజెపి అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.




# టికెట్లు రేట్లు పెంచితే ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులపై చర్యలు తప్పవు

కందుకూరు, పెన్ పవర్ జనవరి 10.



సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణించడం వలన ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో, ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్మకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా శనివారం అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50% మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఆర్టిజిఎస్ ద్వారా మరియు జిల్లాలో గల రవాణా అధికారులు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులు పెడతామని తెలియజేశారు. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 ఖ 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. 11 వ తేదీ నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ చెప్పడం జరిగిందని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మ తెలియచేశారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు



పెన్ పవర్ జనవరి 10.
గుడ్లూరు, స్థానిక బస్టాండ్ సెంటర్ లో రోడ్డు ప్రమాదాలపై పోలీస్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి. ఐ మంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా దరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాధని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా దరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్. ఐ వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు

# ఈనెల 12న వేప చెట్లు తొలగింపుకు వేలం

కందుకూరు,
కందుకూరు మండలం బ్రాహ్మణ పాలెం ఎంపిపి స్కూలు నందు రెండు వేపచెట్లు ప్రహరీ గోడకు అడ్డుగా ఉన్నందున వాటిని తొలగించుటకు ఫారెస్టు డిపార్ట్ మెంటు వారి అనుమతితో సంబంధిత అధికారుల ఆధ్యర్యములో ఈ నెల 12 వ తేదీ ఉదయం 11 గంటలకు ఓపెన్ ఆక్షన్ వేయటకు విద్యా కమిటీ ఛైర్మన్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీర్మానం చేయడం జరిగింది. ఈ ఆక్షన్ లో పాల్గొను వారు 12 వ తేదీ ఉదయం 10 గం॥లకు బ్రాహ్మణ పాలెం ఎంపీపీ స్కూల్ నందు జరిగే ఆక్షన్ లో పాల్గొనవలెనని ఆ పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులు కోరారు

# షావుకారు సుబ్బమ్మ జ్ఞాపకార్థం అన్నా క్యాంటీన్లో ఉచితంగా భోజనం అందుచేత

కందుకూరు, పెన్ పవర్ జనవరి 10.
కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్లో షావుకారు సుబ్బమ్మ జ్ఞాపకార్థం శనివారం మధ్యాహ్నం ఉచితంగా ఆహారం అందజేసారు. వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ ఇంటూరి సుబ్బమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు ఇంటూరి ఆదిశేషయ్య తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్, కోడలు ఆదిలక్ష్మమ్మ మరియు కుటుంబ సభ్యులు అన్నా క్యాంటీన్లో స్వీటు మరియు హాట్, ఉచితంగా భోజనం అందజేశారు.

# మలినేని కాలేజీలో సంక్రాంతి సంబరాలు!

## -ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి స్వామి




సింగరాయకొండ, పెన్ పవర్ జనవరి 10.
మండల పరిధిలోని కనుమళ్ల మలినేని లక్ష్మయ్య కాలేజీ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు అధ్యక్షత వహించగా రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డాక్టరు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో నిర్మించిన శ్రీ విద్య విజయ గణపతి ఆలయం మరియు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల విద్యార్థులు సాంప్రదాయాలను గుర్తు చేస్తూ చక్కటి వేషధారణతో నృత్య కలలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఈతరం యువత తెలుగుజాతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయాలని సమాజం పట్ల అవగాహన కలిగి చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు సింగరాయకొండ మండల అధ్యక్షులు మించాల బ్రహ్మయ్య, కూనపరెడ్డి సుబ్బారావు, షేక్ సందాని బాషా, శీలం చంటి, సుదర్శి చంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో రఫ్ఫా...రఫ్ఫా రాజకీయం

**నెల్లూరు, జనవరి 10, పెన్ పవర్:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఫిబ్రవరిలో జరగనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వనిదే సభకు హాజరుకామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఇప్పటికీ అదే స్టాండ్ తో ఉంది. మరోవైపు వరుసగా పని దినాలు కలుపుకొని శాసనసభకు 60 రోజులపాటు హాజరు కాకుంటే ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది. ఇప్పటికే శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరుపై చర్చించారు. ప్రభుత్వానికి నివేదించనున్నారు. స్పీకర్ ద్వారా మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. సాధారణంగా అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నవంబర్ నుంచి జనవరి మధ్య జరగాలి. కానీ ఈసారి ఆలస్యం జరిగింది. ఫిబ్రవరిలో సమావేశాలు ఉంటాయని తెలుస్తోంది. దాదాపు పది రోజులపాటు సభను కొనసాగించాలని స్పీకర్ నిర్ణయించినట్లు సమాచారం. అయితే ఈసారి కూటమి ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గడిచిన ఏడాదిన్నర కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి సమగ్రంగా వివరించనున్నారు ఈ సభ ద్వారా. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్, విశాఖలో పరిశ్రమల ఏర్పాటు, ఏపీకి భారీగా వస్తున్న ప్రాజెక్టులు, తయారీ రంగం పరిశ్రమలు.. ఇలా ప్రతి అంశం గురించి సమగ్రంగా చర్చించే వీలుగా సభలు ఉండనున్నాయి. అర్థవంతమైన చర్చకు తెర లేపనున్నారు. ముఖ్యంగా విపక్ష పాత్రను కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలు పోషించనున్నారు. ప్రజల తరఫున బలమైన వాయిస్ వినిపించి ప్రభుత్వం నుంచి సమాధానాలు రాబట్టనున్నారు. అందుకే లోతైన అధ్యయనం చేయాలని పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. మంత్రులు కూడా సమగ్ర వివరాలతో సభకు హాజరుకావాలని ఇప్పటికే సంకేతాలు పంపించారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఇటీవల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ దేశంలోనే ప్రథమ స్థాయిలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలకు వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనల్లో.. 25% ఏపీకి రావడం నిజంగా శుభపరిణామం. ఇందులో సగం పెట్టుబడులు వచ్చిన ఏపీ అభివృద్ధి సాధించినట్టే. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టే ఒకవైపు అభివృద్ధి.. మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అడుగులు వేస్తోంది. అమరావతి రాజధానితోపాటు పోలవరం ప్రాజెక్ట్ వంటి ప్రాధాన్యతాంశాలను పూర్తిచేసేందుకు గట్టి ప్రయత్నాల్లోనే ఉంది. మొన్ననే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ట్రయల్ రన్ పూర్తి చేసుకుంది. అయితే వైసీపీ నుంచి మాత్రం అంతా తామే చేసాం అన్నట్టు వాయిస్ వస్తోంది. అందుకే దాదాపు పది రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోంది.

## ఆపిల్ సంక్రాంతి ఆఫర్: సగం ధరకే ఐఫోన్ 17.. పాత ఫోన్ ఇచ్చి కొత్త ఐఫోన్ తీసుకెళ్ళండి!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపిల్ కొత్త ఐఫోన్ 17 సిరీస్, ఐఫోన్ Air మోడల్స్‌ను గత ఏడాది గ్రాండ్‌గా లాంచ్ చేసిన సంగతి మీకు తెలిసిందే. అయితే కొత్త ఐఫోన్ కొనాలనుకునే వారికి లేదా పాత ఐఫోన్ నుండి అప్ గ్రేడ్ అవ్వాలి అనుకునేవారి కోసం ఆపిల్ వెబ్‌సైట్‌లో ఒక అదిరిపోయే ఆఫర్ ఉంది. నిజానికి ఐఫోన్ 17 256+దీ మోడల్ అసలు ధర రూ. 82,900, ఐఫోన్ 17 ప్రో ధర రూ. 1,34,900, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధర రూ. 1,49,900

**రూ. 47,900కే ఐఫోన్ 17 ఎలా:**

ఆపిల్ రెండు ఆఫర్ల ద్వారా మీరు సగం ధరకే కొత్త ఐఫోన్ 17ని సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ ద్వారా మీ దగ్గర పాత ఐఫోన్ 16 ఉండి, మంచి కండిషన్‌లో ఉంటే.. ఆపిల్ దానికి రూ. 34 వేల వరకు ఎక్స్ఛేంజ్ వాల్యూ ఇస్తోంది. దింతో ఫోన్ ధర రూ. 48,900కి అవుతుంది. ఇంకా బ్యాంక్ డిస్కౌంట్ కింద కొన్ని సెలెక్ట్ చేసిన క్రెడిట్ కార్డులపై రూ. 1,000 ఇన్స్టంట్ క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. చివరికి ఈ రెండు ఆఫర్లు కలిపితే, మీరు కొత్త ఐఫోన్ 17ను కేవలం రూ. 47,900కే సొంతం చేసుకోవచ్చు.

**ఐఫోన్ 17 ఫీచర్స్ :**

పాత మోడల్స్‌తో పోలిస్తే ఐఫోన్ 17లో అదిరిపోయే మార్పులు చేశారు. ఇందులో 120ఎఢ ప్రోమోషన్ డిస్‌ప్లే ఉంది. దీనివల్ల స్క్రీన్ టచ్ చాలా స్మూత్‌గా ఉంటుంది. సినిమాలు చూసినా, గేమ్స్ ఆడినా చాలా క్వాలిటీగా కనిపిస్తుంది. ఇందులో కొత్త ూ19 చిప్‌సెట్ వాడారు. దీనివల్ల ఫోన్ అస్సలు హ్యాంగ్ అవ్వదు, పైగా బ్యాటరీ కూడా ఎక్కువ కాలం పాటు లైఫ్ ఇస్తుంది. సెల్ఫీ కెమెరా చుస్తే ముందు వైపు 18 మెగాపిక్సెల్ కెమెరా ఇచ్చారు. ఇందులో 'సెంటర్ స్టేజ్ణ అనే ఫీచర్ ఉంది, దీనివల్ల వీడియో కాల్స్ మాట్లాడేటప్పుడు మీరు కదులుతున్నా కెమెరా మిమ్మల్ని ఫోకస్ చేస్తూ సెంటర్ లోనే ఉంచుతుంది.
బ్యాక్ వెనుక కెమెరా చూస్తే వెనుక వైపు రెండు కెమెరాలు ఉన్నాయి. మెయిన్ కెమెరా 48వీూ, అల్ట్రావైడ్ కెమెరా కూడా 48వీూ. తక్కువ వెలుతురులో కూడా ఫోటోలు చాలా స్పష్టంగా వస్తాయి. ఈ ఫోన్ 40ఔ వైర్డ్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. అంటే ఇంతకుముందు కంటే చాలా వేగంగా ఫోన్ ఫుల్ ఛార్జ్ అవుతుంది.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇక మరింత భారీగా..! ఈపీఎఫ్ఓ వేతన పరిమితి పెంపుతో మారనున్న లెక్కలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ రంగంలో పనిచేసే కోట్లాది మంది ఉద్యోగుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ నిబంధనల్లో కీలక మార్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా ప్రావిడెంట్ ఫండ్ జమ చేయడానికి ప్రాతిపదికగా తీసుకునే వేజ్ సీలింగ్ ని పెంచే దిశగా అడుగులు పడుతున్నాయి. దేశవ్యాప్తంగా జీతాలు పెరుగుతున్న క్రమంలో పాత నిబంధనల వల్ల చాలా మంది ఉద్యోగులు సామాజిక భద్రతా ప్రయోజనాలను కోల్పోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సమీక్ష చేపట్టింది. సుమారు పదేళ్లుగా ఈ పరిమితిలో ఎలాంటి మార్పు లేవు.
ప్రస్తుతం అమలులో ఉన్న రూల్స్ ప్రకారం.. ప్రావిడెంట్ ఫండ్‌లో తప్పనిసరిగా చేరడానికి గరిష్ట నెలవారీ వేతన పరిమితి రూ.15వేలుగా ఉంది. అంటే రూ.15వేల కంటే తక్కువ జీతం ఉన్నవారు తప్పనిసరిగా పీఎఫ్ కట్టాలి. అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు వారి ఈపీఎఫ్ఓ కట్టాలా వద్దా అనే నిర్ణయం తీసుకోవచ్చు. ఈ పరిమితిని చివరిసారిగా 2014 సెప్టెంబర్‌లో సవరించారు. అయితే గడిచిన పదేళ్లలో జీవన వ్యయం పెరగడమే కాకుండా.. కనీస వేతనాలు కూడా చాలా రాష్ట్రాల్లో రూ.15వేల మార్కును దాటేశాయి.
వేతన పరిమితిని పెంచాలనే ప్రతిపాదన చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. గతంలో దీనిని రూ.25వేలకు పెంచాలని ప్రభుత్వం భావించినప్పటికీ.. కంపెనీలపై అదనపు భారం పడుతుందనే ఉద్దేశంతో వాయిదా పడింది. మరోవైపు ఉద్యోగ సంఘాలు ఈ పరిమితిని రూ.30వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇటీవల సుప్రీంకోర్టు ఈ వేతన పరిమితిని నాలుగు నెలల్లోగా సమీక్షంచాలని కేంద్ర కార్మిక శాఖను ఆదేశించడంతో ఈ అంశంపై మళ్లీ కదలిక వచ్చింది. కొత్త లేబర్ కోడ్‌ల అమలుకు సిద్ధమవుతున్న తరుణంలో శాలరీపై స్పష్టతనిస్తూ ఈ పరిమితిని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ వేతన పరిమితి పెరిగితే.. లక్షలాది మంది అన్ ఆర్గనైజ్డ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈపీఎఫ్ పరిధిలోకి వస్తారు. నెలకు పీఎఫ్ రూపంలో జమ అయ్యే సొమ్ము పెరగడం వల్ల, ఉద్యోగ విరమణ నాటికి వారి చేతికి వచ్చే రిటైర్మెంట్ కార్పస్ కూడా గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 7 కోట్ల 40 లక్షల మంది చురుకైన కంట్రిబ్యూటర్లు ఉండగా.. మొత్తం 32 కోట్ల ఈపీఎఫ్ ఖాతాలు ఉన్నాయి. ఈ మార్పు ద్వారా కోట్లాది మంది మధ్యతరగతి, అట్టడుగు స్థాయి ఉద్యోగులకు భవిష్యత్తులో ఆర్థిక భరోసా లభించనుందని విశ్లేషకులు అంటున్నారు.

# వైసీపీలో అమరావతి రచ్చ



**అమరావతి, జనవరి 10, పెన్ పవర్:** ఏపీ రాజధాని. కోటాది మంది ఆంధ్రుల ఆశల నగరం..అమరావతి చుట్టే ఏపీ రాజకీయం. అప్పటి నుంచి అదే చర్చ. ఇప్పటికీ అదే రచ్చ. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ చేసిన కామెంట్స్..మరోసారి అమరావతిపై హాట్ డిబేట్‌కు దారితీశాయి. ఏపీ రాజధాని ప్రాంతంగా అమరావతి అనుకూలమైంది కాదన్న జగన్..రాజధానికి మౌలిక సదుపాయాల కొరత ఉందని అన్నారు. లక్షల కోట్ల భారీ ప్రాజెక్ట్ అని కూడా చెప్పుకొచ్చారు.రాజధాని పేరుతో చంద్రబాబు వేలాది ఎకరాల సేకరణ పేరుతో చేస్తున్నది సరైందని కాదని కూడా జగన్ హాట్ కామెంట్స్ చేశారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ మరోసారి రాజధాని అంశాన్ని గెలకడంతో అమరావతి విషయంలో మళ్లీ చర్చ నడుస్తోంది. జగన్ వ్యాఖ్యలు కాస్త పొలిటికల్ డైలాగ్‌వార్‌కు దారితీశాయ్. సీఎం చంద్రబాబుతో సహా మంత్రి నారాయణ..వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడంతో కాక మొదలైంది.అమరావతి రాజధాని విషయంలో వైసీపీ ఆలోచనలు మారుతున్నాయా? లేక మూడు రాజధానుల లైన్‌కే కట్టుబడి ఉన్నారా అనే చర్చ జరుగుతోంది. ఒక్కోసారి ఒక్కో తీరుగా వైసీపీ నేతలు స్పందిస్తున్న తీరు గందరగోళానికి దారితీస్తోందని మండిపడుతున్నాయి కూటమి పార్టీలు. ఓసారి మూడు రాజధానుల ముచ్చటే లేదంటారు. మరోసారి సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంటారు. అమరావతే రాజధాని కానీ..విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటు చేస్తే డెవలప్‌మెంట్‌కు స్కోప్ ఉంటుందని మరో వైసీపీ నేత వాయిస్ వినిపిస్తుంటారు.ఇంతకు ఏపీ రాజధాని అమరావతిపై వైసీపీ స్టాండ్ ఏంటో క్లారిటీ ఇవ్వాలని..జగన్ మాటల్లో కూడా ఈ క్లారిటీ మిస్ అయిందని అంటున్నారు. రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని వ్యతిరేకిస్తున్నారా? రాజధాని నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలను ప్రస్తావిస్తున్నారా? లేక మూడు రాజధానుల నినాదానికే కట్టుబడి ఉన్నారా? ఇదేది స్పష్టత లేదని అంటోంది టీడీపీ. ఓవైపు రాజధాని రైతుల సమస్యలను ప్రస్తావిస్తారు..మరోవైపు లక్షల కోట్ల భారీ ప్రాజెక్ట్ అంటారు. ఇంతకు జగన్ ఉద్దేశమేంటనేది ఎవరికి అంతు చిక్కడం లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏపీకి అంటూ ఓ రాజధాని ఉండాలని ప్రజలు కోరుకుంటుంటే..జగన్ మాత్రం ఏదో ఒక ట్విస్ట్ ఇస్తూ చర్చకు..రచ్చకు ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడుతున్నారు.ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా..అమరావతి రైతుల కోరిక ప్రకారం రాజధానికి చట్టబద్దత కోసం..గెజిట్ తెచ్చేందుకు ఏపీ సర్కార్ ప్రయత్నిస్తోంది. ఇలాంటి టైమ్‌లో మాజీ సీఎం జగన్ మరోసారి కన్ఫ్యూజన్ క్రియేట్ చేసేలా..మాట్లాడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ దారుణంగా ఓడిపోయిందని మర్చిపోయారా అంటూ గుర్తు చేస్తున్నారు. విశాఖ ఆర్థిక రాజధాని అంటూ ఉత్తరాంధ్రలో..కనీసం కూటమి అభ్యర్థులకు గట్టి పోటీ ఇవ్వలేకపోయిందని విమర్శిస్తున్నారు.వైసీపీ ఘోర పరాజయానికి రాజధాని అంశం కూడా ప్రధాన కారణమనే విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు. గుంటూరు జిల్లా నుంచి విజయవాడ వరకు వైసీపీ అడ్రస్ లేకుండా పోయిందని..అమరావతిని కాదనుకుని..మూడు రాజధానులు అంటూ కొత్త నివాదం ఎత్తుకోవడమే అందుకు కారణమంటూ వైసీపీపై అటాక్‌కు దిగుతున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా..ప్రజల అభిప్రాయం..ఆకాంక్షలకు విరుద్ధంగా జగన్ మాట్లాడాల్సిన తీరు ఇది కాదంటూ తప్పుబడుతోంది టీడీపీ. రాజధాని విషయంలో వైసీపీనే కన్ఫ్యూజన్‌లో ఉందో..లేక ప్రజలనే కన్ఫ్యూజన్‌లో పెట్టి..హిడెన్ ఎజెండాతో ముందుకు వెళ్తుందో తెలియదు కానీ..ఈ గందరగోళానికి చెక్ పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్.

**రైతులకు మద్దతుగా**

అమరావతి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన పై ఒక క్లారిటీ వస్తోంది. ఆ పార్టీకి అమరావతి రాజధాని అనేది శాపంగా మారింది. అమరావతిని కాదని మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకువచ్చే క్రమంలో.. ఒక్క అమరావతి ప్రజలే కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలు వ్యతిరేకించారు. అయినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎంత మాత్రం మార్పు కనిపించడం లేదు. గత కొద్ది రోజులుగా అమరావతి విషయంలో మళ్లీ కలుగజేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే అమరావతి రైతులు ఇప్పుడు భయపడుతున్నారు. రెండో విడత భూ సమీకరణకు రకరకాల షరతులు పెడుతున్నారు. అయితే దీని వెనుక ఉన్న కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే 2019 నుంచి 2024 మధ్య వారికి చుక్కలు చూపించింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకే ఇప్పుడు అమరావతి రైతులు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేస్తున్నారు.ఇంకా కూటమి ప్రభుత్వానికి మూడేళ్ల వ్యవధి ఉంది. ఇప్పుడు తీసుకున్న భూములకు బదులు రిటర్నబుల్ ఫ్లాట్స్ అభివృద్ధి చేయాలన్నది ఈ షరతు. అలా చేయకపోతే మూడు సంవత్సరాల్లో ఐదు లక్షల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే ఎన్నికలు జరుగుతాయి. పొరపాటున మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ పరిస్థితి వారికి తెలుసు. అందుకే కూటమి ప్రభుత్వం ఎదుట ఈ కీలక ప్రతిపాదన పెడుతున్నారు. ఒకటి కూటమి ప్రభుత్వానికి హెచ్చరించినట్లు అవుతుంది. ముందే జాగ్రత్త పడినట్లు అవుతుంది.అమరావతి రైతుల్లో భయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కారణం. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ కొత్త పల్లవి అందుకుంటుంది. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అమరావతి రైతులకు ఎంతలా ఇబ్బంది పెట్టాలో అంతలా పెట్టారు. ఇప్పుడు రైతుల భయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్వాన్స్ గా తీసుకుంటుంది. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి ప్రస్తావన తెచ్చేందుకు భయపడేది. కానీ అదనపు భూ సమీకరణకు ప్రభుత్వం దిగడంతో రైతుల నుంచి ఒక రకమైన ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే దానిని అసంతృప్తిగా భావిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అది అసంతృప్తి కాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై భయం అన్న విషయం మరిచిపోతోంది. అమరావతి ప్రాంత రైతులు ప్రత్యామ్నాయంగా జగన్మోహన్ రెడ్డిని చూడరు. అవసరం అనుకుంటే ఏ చిన్న పార్టీ కైనా అక్కడ అవకాశం ఇస్తారే కానీ.. అమరావతి రైతులపై ఎంత ప్రేమ వలకబోసినా వారు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత మాత్రం ఛాన్స్ ఇవ్వరు. ఇది ముమ్మాటికి వాస్తవం.

# ఏపీలో కారవాన్ టూరిజం ప్రారంభం.. ఎంచక్కా 4 మార్గాల్లో ప్రయాణం

**విజయవాడ, జనవరి 10, పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కారవాన్ టూరిజం ప్రారంభమైంది. ఏపీటీడీసీ పోర్టల్ ద్వారా వీటిని బుక్ చేసుకుని టీవీ, ఫ్రిజ్, వాష్‌రూమ్ వంటి సదుపాయాలతో ప్రయాణించవచ్చు.మీకు కారవాన్ అనగానే సెలబ్రిటీలు, ముఖ్యంగా సినీ ప్రముఖులు గుర్తుకొస్తారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం పర్యారక రంగానికి ఊతమిచ్చేందుకు కారవాన్ టూరిజాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు కూటమి ప్రభుత్వం మొదటిసారిగా కారవాన్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవాల వంటి రాష్ట్రాల తరహాలోనే ఏపీలో కూడా పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ఓజీ డ్రీమ్ లైనర్స్, ఇండియా లక్సీ కారవాన్ ూఙా అనే రెండు సంస్థలను ఎంప్యానల్ చేసింది. ప్రస్తుతం ఈ సంస్థలు 5, 6 సీట్లు, 10–12 సీట్ల సామర్థ్యం కలిగిన నాలుగు వాహనాలను నాలుగు ప్రధాన మార్గాల్లో నడుపుతున్నాయి. ఆసక్తి గల పర్యాటకులు వీటిని నేరుగా ఏపీటీడీసీ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నుండి భీమవరం, దిండి వరకు ప్రత్యేకంగా 6 రోజుల ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ ధర రూ.3.50 లక్షలుగా నిర్ణయించారు. జనవరి 10, 11, 12 తేదీల్లో బుకింగ్ చేసుకున్న వారికి ఆ రోజు నుండి ఆరు రోజుల పాటు ఈ ప్రయాణం సాగుతుంది. పండుగ సెలవుల్లో వినూత్నంగా ప్రయాణించాలనుకునే పర్యాటకుల కోసం హైదరాబాద్ నుండి 4 కారవాన్ వాహనాలు అందుబాటులో ఉంచారు.ఈ కారవాన్ టూరిజంలో భాగంగా పర్యాటకుల సౌకర్యార్థం సకల వసతులు కల్పించారు. పగటిపూట పర్యాటక ప్రాంతాలను సందర్శించి, రాత్రి వేళల్లో కారవాన్‌లోనే నిద్రించేలా సీట్లను పడకలుగా మార్చుకునే వీలుంటుంది. వీటిలో టీవీ, ఫ్రిజ్, వాష్‌రూమ్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి. భోజనం కోసం పర్యాటకుల కోరిక మేరకు నచ్చిన హోటళ్ల వద్ద వాహనాన్ని ఆపుతారు. అయితే భోజన ఖర్చులు ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది. భద్రత దృష్ట్యా రాత్రి సమయాల్లో ఈ వాహనాలను పర్యాటక శాఖ హోటళ్లు లేదా ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల ప్రాంగణాల్లో పార్కింగ్ చేస్తారని తెలిపారు.

**కారవాన్ టూరిజం నాలుగు రూట్లు ఇవే..**

రూట్ 1: విశాఖపట్నం నుంచి అరకు, లంబసింగి (ఒకటిన్నర రోజు)
ప్యాకేజీ ధర 42,500 రూపాయలుగా నిర్ణయించారు (10– 12 సీట్ల కారవాన్), రూ.31,500 (5 నుంచి 6 సీట్లు)
రూట్ 2: విశాఖపట్నం నుంచి సింహాచలం, అన్నవరం, పిఠాపురం, ద్రాక్షారామం, సామర్లకోట, మీదుగా వాడపల్లి (ఒకటిన్నర రోజు)
ప్యాకేజీ ధర రూ.42,500 గా నిర్ణయించారు (10 నుంచి 12 సీట్ల కారవాన్), రూ.31,500 (5 నుంచి 6 సీట్లు)
రూట్ 3: హైదరాబాద్ నుంచి ఏపీలోని గండికోట (రెండు రోజుల టూర్)
ఈ ప్యాకేజీ ధర రూ.85,000 (10 నుంచి 12 సీట్లు), రూ.64,000గా (5, 6 సీట్లు) నిర్ణయించారు.
రూట్ 4: హైదరాబాద్ నుంచి సూర్యలంక (రెండు రోజులు టూర్) 10 నుంచి 12 సీట్లకు ప్యాకేజీ ధర రూ.85,000 కాగా, 5– 6 సీట్లకు రూ.64,000గా ప్రకటించారు.
ఈ కారవాన్ టూరిజం సక్సెస్ అయితే త్వరలో మరిన్ని కారవాన్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. మరిన్ని మార్గాల్లో కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

# హాట్ టాపిక్ గా వైసీపీ నేతల ఆస్తులు

**విజయవాడ, జనవరి 10, పెన్ పవర్:**

గత పదేళ్ల కాలంలో ఎంపీల ఆస్తుల్లో జరిగిన మార్పులపై ఏడీఆర్ సంస్థ చేసిన తాజా అధ్యయనం దేశ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 2014 నుంచి 2024 వరకు వరుసగా మూడు సార్లు గెలిచిన 102 మంది ఎంపీల ఆస్తుల వివరాలను ఈ సంస్థ విశ్లేషించింది. ఈ అధ్యయనంలో అత్యంత వేగంగా ఆస్తులు పెరిగిన ఎంపీల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కీలక స్థానాల్లో నిలవడం విశేషంగా మారింది.టాప్ మూడు ఎంపీల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు, ఆ ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీ అయిన వైసీపీకి చెందిన వారు కావడం మరింత ఆసక్తికర అంశం. రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్ రెడ్డి ఆస్తులు పదేళ్లలో ఏకంగా 550 శాతం పెరిగినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 2014లో ఆయన ఆస్తులు సుమారు రూ.22 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.66 కోట్లకు చేరాయి. 2024లో ఇవి రూ.146 కోట్లకు పెరిగినట్లు అఫిడవిట్‌లో నమోదైంది. ఈ వేగవంతమైన పెరుగుదలతో దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆస్తులు పెరిగిన ఎంపీల్లో ఆయన మూడో స్థానంలో నిలిచారు.ఇక కడప లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆస్తులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ఆయన ప్రకటించిన
ఆస్తుల విలువ రూ.7 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.18 కోట్లకు చేరింది. 2024 ఎన్నికల సమయంలో ఇవి రూ.40 కోట్లుగా నమోదయ్యాయి. ఆస్తుల పెరుగుదల పరంగా చూస్తే ఆయన దేశంలో 15వ స్థానంలో నిలిచినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది. ఈ ఇద్దరిని మించి టాప్ స్థానంలో నిలిచిన ఎంపీ జార్ఖండ్‌కు చెందిన విజయ్ కుమార్ హన్సదక్ అని అధ్యయనం స్పష్టం చేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి చెందిన ఈ నేత రాజ్ మహల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014లో ఆయన ఆస్తులు కేవలం రూ.68.63 లక్షలుగా ఉండగా, 2024 నాటికి రూ.6 కోట్లకు పెరిగాయి. ఇది దాదాపు 804 శాతం పెరుగుదలగా ఏడీఆర్ లెక్కించింది.తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆస్తులు కూడా పదేళ్లలో 488 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆయన 24వ స్థానంలో నిలిచారు. ఇక ఏపీ నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆస్తులు 177 శాతం పెరిగాయి. పెరుగుదల పరంగా ఆయన 28వ స్థానంలో ఉన్నారు.ఇదిలా ఉండగా, ఆస్తులు తగ్గిన అరుదైన ఉదంతంగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ పేరు వినిపిస్తోంది. గుజరాత్‌లోని నవ్‌సారి నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఆయన ఆస్తులు పదేళ్లలో 47 శాతం తగ్గినట్లు తేలింది. 2014లో రూ.74.47 కోట్లుగా ఉన్న ఆయన ఆస్తులు 2024 నాటికి రూ.39.49 కోట్లకు తగ్గాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా ఎంపీల ఆస్తుల సగటు పెరుగుదల 110 శాతంగా ఉందని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. టాప్ 10లో ఐదుగురు బీజేపీ ఎంపీలు ఉండగా, వైసీపీ రెండో స్థానంలో నిలవడం గమనార్హంగా మారింది.

# తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టిన అనుష్క శర్మ.. ట్రెండింగ్‌లో RCB






**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో అనుష్క శర్మ తన అరంగేట్ర మ్యాచ్ లో అద్భుతంగా రాణించింది. అనుష్క శర్మ అంటే వెంటనే కోహ్లీ భార్య అని గుర్తుకొస్తే పొరపాటే. ఆమె మధ్యప్రదేశ్‌కు చెందిన మహిళా క్రికెటర్. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా శనివారం (జనవరి 10) గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్జ్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. శనివారం మధ్యాహ్నం ప్రారంభమైన ఈ మ్యాచ్ లో గుజరాత్ తరపున ఆడుతున్న అనుష్క తన ఐపీఎల్ డెబ్యూ మ్యాచ్ లో 30 బంతుల్లోనే 44 పరుగులు చేసి సూపర్ ఇన్నింగ్స్ ఆడింది. ఆమె ఇన్నింగ్స్ లో 7 ఫోర్లున్నాయి. మూనీ ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన అనుష్క.. గార్డ్ నర్ తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. వీరిద్దరి జోడీ ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు భారీ స్కోర్ అందించారు. ఈ క్రమంలో అనుష్క ఎలాంటి చెత్త షాట్లకు వెళ్లకుండా చూడచక్కని షాట్లతో అలరించింది. వాస్తవానికి ఐపీఎల్ మెగా ఆక్షన్ లో అనుష్కను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు చేయాల్సి ఉంది. రూ. 10 లక్షల కనీస ధరతో వేలల్లోకి వచ్చిన అనుష్కను కొనడానికి రాయల్ ఛాలెంజర్స్ బాగా ఆసక్తి చూపించింది. రూ.40 లక్షల వరకు బిడ్ కొనసాగించింది. చివరికి రూ.45 లక్షలకు గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఈ సీన్ మెగా ఆక్షన్ లో హైలెట్ గా మారింది.ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేస్తున్న గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. కెప్టెన్ ఆష్లీ గార్డ్‌నర్ 65 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచింది. అనుష్క శర్మ 40 పరుగులు చేసి రాణించగా.. సోఫీ డివైన్ 38 పరుగులు చేసి పవర్ ప్లే లో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడింది. చివర్లో జార్జియా వేర్‌హామ్ 10 బంతుల్లోనే 3 సిక్సర్లతో 27 పరుగులు చేసి జట్టు స్కోర్ ను 200 పరుగులు దాటించింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ రెండు వికెట్లు పడగొట్టింది.

**ఎవరీ అనుష్క శర్మ..?**

కోహ్లీ సతీమణి అనుష్క శర్మ కావడం.. అదే పేరున్న ప్లేయర్ అనుష్క శర్మ మహిళల ఆర్సీబీ జట్టులోకి వస్తే ఆమె పేరు బాగా పబ్లిసిటీ అవ్వడం ఖాయం. కానీ గుజరాత్ టైటాన్స్ అనుష్కను దక్కించుకుంది. ఆమె అసలు పేరు అనుష్క బ్రిజ్మోహన్ శర్మ. అక్టోబర్‌లో జరిగిన సీనియర్ ఉమెన్స్ ఇంటర్–జోనల్ టీ20 ట్రోఫీలో లిస్ట్ ఏ లో సెంట్రల్ జోన్ తరపున ఆడుతూ 63 యావరేజ్.. 125 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసింది. సీనియర్ ఉమెన్స్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున అద్భుతంగా రాణించింది. దూకుడుగా ఆడుతూ తన స్పిన్ బౌలింగ్ లోనూ రాణిస్తుంది. ఈ 22 ఏళ్ళ మధ్యప్రదేశ్ ప్లేయర్ ఒకవేళ ఆర్సీబీ జట్టులో ఉంటే "అనుష్క శర్మ" అని పేరు పెట్టుకున్న ఆమె బాగా వైరల్ అయ్యేది. ఎందుకంటే ఆర్సీబీ జట్టు అంటే విరాట్ కోహ్లీ పేరు మారుమ్రోగుతుంది. కోహ్లీ సతీమణి అనుష్క శర్మ కావడంతో ఆమె పేరు కూడా ట్రెండింగ్ లో నిలిచేది.

# డీవై పాటిల్ స్టేడియంలో పరుగుల ప్రవాహం... గుజరాత్ జెయింట్స్ దే గెలుపు

- డబ్ల్యూపీఎల్ 2026లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం
- యూపీ వారియర్జ్‌పై 10 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయం
- గుజరాత్ బ్యాటర్ ఆష్లే గార్డ్‌నర్ అద్భుత హాఫ్ సెంచరీ
- యూపీ బ్యాటర్ ఫోబ్ లీచ్‌ఫీల్డ్ మెరుపు ఇన్నింగ్స్ వృథా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో గుజరాత్ జెయింట్స్ గెలుపుతో శుభారంభం చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో యూపీ వారియర్జ్‌పై 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు చెలరేగడంతో అసలైన టీ20 మజా లభించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూపీ వారియర్జ్ బౌలింగ్ ఎంచుకోగా, గుజరాత్ జెయింట్స్ బ్యాటింగ్‌కు దిగింది. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ (41 బంతుల్లో 65) అద్భుత హాఫ్ సెంచరీతో జట్టును ముందుండి నడిపించింది. ఆమెకు సోఫీ డివైన్ (20 బంతుల్లో 38), అనుష్క శర్మ (30 బంతుల్లో 44) చక్కటి సహకారం అందించారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (10 బంతుల్లో 27 నాటౌట్), భారతి ఫుల్మాలి (7 బంతుల్లో 14 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో గుజరాత్ భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 208 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూపీ వారియర్జ్ గట్టిగానే పోరాడింది. ఫోబ్ లీచ్‌ఫీల్డ్ (40 బంతుల్లో 78 పరుగులు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించింది. ఆమె ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. అయితే, కీలక సమయంలో వికెట్లు కోల్పోవడంతో యూపీ లక్ష్యానికి దూరమైంది. చివర్లో శ్వేతా సెహ్రావత్ (25), ఆశా శోభన (27 నాటౌట్) రాణించినా ఫలితం లేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్, సోఫీ డివైన్, జార్జియా వేర్‌హామ్ తలో రెండు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# టాప్-5 ఫిక్స్.. సిరాజ్‌కు ఛాన్స్.. తొలి వన్డేకి టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు 2026లో తొలి సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. న్యూజిలాండ్ తో మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో భాగంగా తొలి వన్డే ఆదివారం (జనవరి 11) జరగనుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. వడోదర వేదికగా దీజూ స్టేడియం ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తోంది. తొలి వన్డేలో భారత జట్టు అత్యంత పటిష్ఠంగా కనిపిస్తోంది. సొంతగడ్డపై ఆడుతుండడంతో పాటు కెప్టెన్ శుభమాన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ జట్టులో చేరారు. సీనియర్ ప్లేయర్ సిరాజ్ కూడా జట్టులో స్థానం దక్కించుకున్నాడు. స్టార్ ప్లేయర్స్ అందరూ అందుబాటులో ఉండడంతో తొలి వన్డేలో టీమిండియా ఆడబోయే జట్టుపై ఆసక్తి నెలకొంది.

కెప్టెన్ శుభమాన్ గిల్ జట్టులోకి చేరడంతో రోహిత్ శర్మతో ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ కు గాయం కారణంగా దూరమైన గిల్.. జైశ్వాల్ స్థానంలో ప్లేయింగ్ 11 లోకి రానున్నాడు. మూడో స్థానంలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చేస్తాడు. నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ స్థానానికి తిరుగు లేదు. ఆస్ట్రేలియా సిరీస్ లో గాయపడిన అయ్యర్.. గైక్వాడ్ స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఐదో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ గా కేఎల్ రాహుల్ ఆడతాడు. టాప్ -5 వరకు ఠ టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ లో ఎలాంటి మార్పులు ఉండవు.వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తో పాటు యశస్వి జైశ్వాల్ బెంచ్ కే పరిమితం కానున్నారు. ముఖ్యంగా జైశ్వాల్ తన చివరి మ్యాచ్ లో సెంచరీ కొట్టినా తుది జట్టులో లేకపోవడం బ్యాడ్ లక్. ఆరో స్థానంలో నితీష్ కుమార్ రెడ్డి లేదా వాషింగ్ టన్ సుందర్ లలో ఒకరికి ఛాన్స్ దక్కనుంది. స్పిన్ వికెట్ కావడంతో సుందర్ వైపే మొగ్గు చూపొచ్చు. ఏడో స్థానంలో జడేజా స్థానానికి ఎలాంటి డోకా లేదు. ఏకైక స్పిన్నర్ గా కుల్దీప్ యాదవ్ 8వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. పేసర్లుగా అర్షదీప్ సింగ్ జట్టులో ఉంటాడు. సిరాజ్, హర్షిత్ రానా, ప్రసిద్ కృష్ణలలో ఇద్దరికి చోటు దక్కనుంది. రిపోర్ట్స్ ప్రకారం ప్రసిద్ బెంచ్ కు పరిమితం కావొచ్చు.

**న్యూజిలాండ్ తో తొలి వన్డేకు ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా):**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

# సీనియర్స్ లో బాలయ్య ఒక్కడే అలా!

ఫిట్ నెస్ విషయంలో సెలబ్రిటీలు ఎంత కేర్ ఫుల్ గా ఉంటారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. రోజులో రెండు గంటలు తప్పక వ్యాయామానికి కేటాయిస్తారు. ఒకప్పుడు ఫిట్ నెస్ పరంగా బాలీవుడ్ తారలు హైలైట్ అయ్యేవారు. ఇప్పుడు వాళ్లను మించిన ఫిట్ నెస్ ఫ్రీక్ లుగా టాలీవుడ్ స్టార్లు తయారవుతున్నారు. ఫిట్ నెస్ విషయంలో ఎంత మాత్రం అజాగ్రత్తగా ఉండటం లేదు. కేవలం పాత్ర అవసరం మేరకే కాకుండా ఫిట్ నెస్ పై ప్రత్యేక శ్రద్ధతో శ్రమిస్తున్నారు. దీంతో రెండు రకాల లాభాలు పొందుతున్నారు. మంచి ఆరోగ్యంతో పాటు కావాల్సిన లుక్ లోకి మారిపోతున్నారు. సీనియర్ హీరోలు వెంకటేష్, నాగార్జున ఈ విషయంలో ఎప్పటి నుంచో ముందుంటున్నారు. వెంకటేష్ మంచి బాడీషేప్ మెయింటెన్ చేయడం అన్నది కొన్ని దశాబ్దాలుగా జరుగుతోంది. ఇప్పటికీ నాగార్జున అదే స్మార్ట్ లుక్ లో అలరిస్తున్నారు. వీరిద్దరిని చూసి...ప్రత్యేకించి నాగార్జున స్ఫూర్తితో మెగాస్టార్ చిరంజీవి కూడా స్మార్ట్ లుక్ లోకి మారిపోయారు. ఇప్పటి వరకూ లుక్ పరంగా పెద్దగా పట్టించుకోలేదు గానీ తాను కూడా మారాలని చిరంజీవి కసరత్తులు మొదలు పెట్టి రూపంలో చాలా మార్పులే తీసుకొచ్చారు. వింటేజ్ లుక్ లో వైరల్ అవుతోన్న చిరంజీవి తాజా ఫోటోలే అందుకు నిదర్శనం. ఈ స్మార్ట్ లుక్ లోనే శంకర ప్రసాద్ లో అలరించనున్నారు. ఇకపై అన్నయ్య ఇదే లుక్ ని మెయింటెన్ చేయాలని అభిమానులు కోరుతున్నారు. వాళ్ల కోరిక సహా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చిరు కసరత్తులు వదిలే ఛాన్సే ఉండదు. ఇక సీనియర్లలో మిగిలింది ఎవరు? అంటే నటసింహ బాలకృష్ణ. ఇంత వరకూ బాలయ్య జిమ్ వీడియోలు ఎక్కడా బయటకు రాలేదు. ఫిట్ నెస్ పరంగా ఆయన ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? అన్న డేటా కూడా లేదు. ఆన్ స్క్రీన్ పై బాలయ్య లుక్ కోసం ప్రత్యేక కసరత్తులు అవసరం లేదు. బాలయ్య స్వాగ్ తోనే చెల్లిపోతుంది. కానీ ఇంత వరకూ బాలయ్య లుక్ పరంగా మార్పులు తీసుకొచ్చే పాత్రల్లో కనిపించలేదు. ఆ జానర్ స్టోరీలు బాలయ్యకు రాకపోవడంతో? ఆయనా ఛాన్స్ తీసుకోలేదు. కానీ వస్తే బాలయ్య కూడా అంతకుమించి శ్రమిస్తారు. అతడెప్పుడు దర్శకుల హీరోనే. వెండి తెరపై దర్శకుల హీరోగా కనిపించడం కోసం ఎంతైనా కష్టపడతారు. మరి ఆ ఛాన్స్ 111వ సినిమాకు ఉంటుందా? ఉండదా? అన్నది చూడాలి. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో 111వ చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.





పరాశక్తి ఈవెంట్‌లో శ్రీలీల టైమ్‌లెస్ బ్లాక్ శారీ మ్యాజిక్



షెరీనా కపానీ కస్టమ్ క్రిమ్సన్ చీరలో సిమ్రాన్ కౌర్ మండిపడింది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965